



Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com






ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 607 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర 09 మంగళవారండిసెంబర్2025 పేజీలు : 4 వెల : అమూల్యం




## డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులు

## డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్ల పెట్టుబడులు

## ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్ల పెట్టుబడులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' మొదటి రోజున భారీగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయి. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, ఫ్యూచర్ సిటీలో జరిగిన ఈ సదస్సులో వివిధ కంపెనీలతో రూ.1.88 లక్షల కోట్ల మేర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో ఆయా కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయి.

## వ్యర్థాలను శక్తిగా మార్చుతున్న

# మోడల్ దేశానికి ఆదర్శం

### -తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో జిహెచ్ఎంసీ వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు ఆకర్షణ

హైదరాబాద్, డిసెంబర్ 8 భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో జీ హెచ్ ఎం సి ఏర్పాటు చేసిన నెట్ జీరో పేవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి దిశగా వేస్ట్ టు ఎనర్జీ మోడల్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం వ్యర్థాల నిర్వహణలో భారతదేశంలోనే ముందడుగు వేసి, వాటిని శక్తిగా మారుస్తూ ఉన్నత మోడల్‌గా నిలుస్తోంది. ప్రస్తుతం జిహెచ్ఎంసీ నిర్వహిస్తున్న మూడు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు రోజుకు సుమారు 3,500 టన్నుల (రీప్రోసెస్డ్ డ్రై వేస్ట్) ను శుద్ధి చేసి, 12 లక్షల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. రీసైకిల్ చేయలేని కఠిన వ్యర్థాలను ప్రాసెస్ చేసి శక్తిగా మారుస్తున్న ఈ ప్లాంట్లు, నగర వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తున్నాయని అధికారులు వివరించారు.



# పాత 50 పైసల నాణేలు చెల్లుబాటులోనే

### వాట్సాప్‌లో ఆర్బీఐ స్పష్టీకరణ





2


ముంబై డిసెంబరు 8 (
దేశంలో నాణేలపై పుకార్లు పెరగడంతో ప్రజలు, వ్యాపారులు అనవసరంగా అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా రూ.10 నాణేలు చెల్లవన్న అపోహ చాలాకాలంగా తిరుగుతోంది. ఆర్బీఐ పలుమార్లు వివరణ ఇచ్చినా, ఇంకా చాలా చోట్ల దుకాణదారులు రూ.10 నాణేలు తీసుకోవడానికి తిరస్కరిస్తున్నారు.

# కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు



కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె. శంకర అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించడంతో, ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా, శంకర పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యకు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది.







# వృద్ధాలను శక్తిగా మార్చుతున్న మోడల్ దేశానికి ఆదర్శం

ఈ ప్రాజెక్టులు దేశంలోనే అత్యాధునిక సాంకేతికతతో పనిచేస్తూ, జిహెచ్ఎంసీను పచ్చ శక్తి ఉత్పత్తిలో కీలక సంస్థగా నిలబెట్టాయి. దీంతో పాటు, వేస్ట్ టు ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచే లక్ష్యంతో జిహెచ్ఎంసీ కొత్త ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ చర్యలు అమల్లోకి వస్తే నగరంలో ల్యాండ్‌ఫిల్స్ తగ్గి, గాలి నాణ్యత మెరుగై, నగరం మరింత ఆరోగ్యకరమైన ప్రకృతి వాతావరణం పొందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శుభ్రమైన శక్తి ఉత్పత్తి పెరగడంతో హైదరాబాద్ ఎనర్జీ ఇకోసిస్టమ్ బలోపేతం అవుతుందని, నగరం నెట్ జీరో అర్బన్ లీడర్‌గా ఎదగడానికి ఇది అత్యవసరమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర రాజధాని హరిత ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేస్తున్న ప్రస్తుత సందర్భంలో, వేస్ట్ టు ఎనర్జీ మోడల్ పెద్ద అవకాశాలను తెప్పిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. పరిశ్రమ, సాంకేతిక రంగాల్లో సుస్థిర పరిష్కారాలను ప్రోత్సహించే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలకు ఇది బలమైన మద్దతుగా నిలుస్తోంది. “శుభ్రమైన నగరం, పచ్చ ఆర్థిక వ్యవస్థ, శక్తివంతమైన తెలంగాణ” అనే దృక్పథంతో చేపట్టుతున్న ఈ ప్రణాళికలు, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా చూచబడుతున్నాయి.

# విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెడుతున్నాం

రైతులు, వ్యవసాయ రంగం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొనకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై కూడా సీఎం వ్యాఖ్యానిస్తూ, గతంలో నిర్వీర్యమైన పథకాలను తిరిగి సక్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర పథకాల పాత్ర కీలకమని, అవి నిలిచిపోయినప్పుడు ప్రజలకు నష్టం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.
ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించడం ప్రస్తుతం ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యమని, పెట్టుబడులను ఆకర్షించేందుకు భారీ ప్రయత్నాలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు, పారదర్శక విధానాలు అందుబాటులో ఉంటే ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి హబ్‌గా ఎదగగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర వృద్ధిరేటు పునరుద్ధరణ ప్రారంభమైన సమయంలో, ప్రభుత్వ చర్యలు ప్రజల్లో ఆశావాదాన్ని పెంచుతున్నాయని, ఉత్తమ పాలనతో ఆర్థిక పునర్నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన ధృవీకరించారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని ప్రశంసించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 (నవజ్యోతి ప్రతినిధి): ఇండిగో విమానాల రద్దు కారణంగా దేశవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల్లో, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడి నిర్ణయాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. విమాన సర్వీసుల లోటుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, శాఖ తరఫున రామ్మోహన్ సమయోచిత నిర్ణయాలు తీసుకున్నారని మోదీ అభినందించారు. ఇండిగో సమస్యపై రామ్మోహన్ నాయుడు వేగంగా స్పందించారని, సరైన సమయంలో సరైన చర్యలు తీసుకున్నారని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వస్తున్న విమర్శలు, ఆరోపణలను పట్టించుకోకుండా, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలని ప్రధాని సూచించినట్లు తెలుస్తోంది. గత వారం రోజులుగా ఇండిగో ఎయిర్‌లైన్స్ వందలాది విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోవడం, షెడ్యూల్ మార్పులు వంటి సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రిత్వ బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్ నాయుడు విమర్శలను ఎదుర్కొంటున్న సందర్భంలో, ప్రధాని నుంచి వచ్చిన మద్దతు ఆయన్ను మరింత బలపరిచే అంశంగా చూడబడుతోంది. ఈ సంక్షోభానికి సంబంధించిన చర్యలను రాజ్యసభలో వివరించిన రామ్మోహన్ నాయుడు, పరిస్థితి క్రమంగా అదుపులోకి వస్తోందని తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులు తగ్గేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ తరుణంలో ప్రధాని స్వయంగా ఆయన పనితీరును ప్రశంసించడం రాజకీయపరంగా, పరిపాలనా పరంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పాత 50 పైసల నాణేలు చెల్లుబాటులోనే

ఈ నేపథ్యంలో నేడు రిజర్వ్ బ్యాంక్ నేరుగా చర్యలకు దిగింది. ఆర్బీఐ వాట్సాప్ ద్వారా ప్రజలకు పర్సనల్ మెసేజ్‌లు పంపుతూ నాణేల చెల్లుబాటు గురించి స్పష్టంగా తెలియజేసింది. నాణేలపై వస్తున్న పుకార్లను ఖండిస్తూ, అవగాహన కలిగించే వీడియోను కూడా షేర్ చేసింది.ఆర్బీఐ పంపిన వివరాల ప్రకారం ఽ50 పైసల నాణే నుంచి రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చట్టబద్ధమైనవే. వీటి డిజైన్ ఒక్కోసారి మారవచ్చు కానీ, డిజైన్ మార్పుతో చెల్లుబాటు మారదని స్పష్టం చేసింది. నాణేల గురించి అసత్య ప్రచారాలు, సోషల్ మీడియా పుకార్లు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని ఆర్బీఐ హెచ్చరించింది.వ్యాపారులు, దుకాణదారులు కూడా ఎలాంటి సందేహం లేకుండా నాణేలను స్వీకరించాలని రిజర్వ్ బ్యాంక్ కోరింది.దేశవ్యాప్తంగా నాణేల చెల్లుబాటుపై నెలకొన్న అపోహలను తొలగించేందుకు ఈ నేరుగా పంపిన వాట్సాప్ సందేశాలు ప్రభావం చూపుతాయని ఆర్బీఐ అధికారులు భావిస్తున్నారు.

# రెండేళ్ల కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలమైంది

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రెండేళ్ల పాలన అనేది ప్రభుత్వ పనితీరుకు గీటురాయిలాంటిదని, కానీ ఈ ప్రభుత్వం నిస్సారంగా, నిరర్థకంగా మిగిలిపోయిందని హరీశ్ రావు దుయ్యబట్టారు. “ఈ రెండేళ్లలో ఆత్మస్తుతి, పరనింద తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదు. మా ప్రభుత్వం రాగానే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు తెచ్చాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా దర్బార్ కూడా ఇప్పుడు అమలు కావడం లేదు. కేసీఆర్ తెచ్చిన మెట్రో రైలు, ఫార్మా సిటీ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేయడం మినహా వీరేమీ చేయలేదు” అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఆరోపించారు.రైతుల సమస్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. “మక్కలు కొని 50 రోజులు దాటినా రైతులకు ఇంకా డబ్బులు ఇవ్వలేదు. రైతులకు బేడీలు వేసిన ఈ ప్రభుత్వం రైతు సంక్షోభ ప్రభుత్వం. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మద్యం దుకాణాలకు నోటిఫికేషన్లు ఇచ్చి రాష్ట్రాన్ని ‘తాగుబోతుల తెలంగాణ’గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు” అని విమర్శించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు అడిగితే విజిలెన్స్, ఏసీబీ దాడులు చేయిస్తోందని ఆరోపించారు.గ్లోబల్ సమ్మిట్‌ను “గోబెల్స్ సమ్మిట్” అని ఎద్దేవా చేశారు. “గతంలో దావోస్ వెళ్లి డొల్ల కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రేవంత్ నవ్వులపాలయ్యారు. ఇప్పుడు గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న భూమి, ఫార్మా సిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమి బీఆర్ఎస్ హయాంలో సమీకరించినదే. అందులో రేవంత్ చెమట చుక్క కూడా లేదు” అని అన్నారు. కేసీఆర్ యువత ఉద్యోగాల కోసం ఆలోచిస్తే, రేవంత్ ఆ భూములను తన అనుయాయులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. రెండో ఏడాది పాలన “పెనంలోంచి పొయ్యిలో పడినట్లు ఉంది” అని, మూడో ఏడాది ఏమవుతుందో చూడాలని వ్యాఖ్యానించారు.

# స్క్రబ్ టైఫస్ మలేరియా, డెంగీలాంటిదే భయం అక్కర్లేదు: ఏపీ ఆరోగ్య శాఖ భరోసా

**-క్రొత్త వ్యాధి కాదు - ప్రతి సంవత్సరం కేసులు నమోదవుతాయి**

**-సమయానికి మందులు తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చు-గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక అలర్ట్‌బీ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధం**

అమరావతి, డిసెంబర్ 8 : స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి రాష్ట్రంలో వస్తున్న ప్రచారంపై ప్రజలు బెదిరిపోవాల్సిన అవసరం లేదని ఏపీ వైద్య%-%ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. ఇది కొత్త వ్యాధి కాదు, మలేరియా, డెంగీ లాంటిదే ఒక జ్వరవ్యాధి అని, సమయానికి చికిత్స అందితే పూర్తిగా తగ్గుతుందని ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు 1566 కేసులు నమోదయ్యాయని, గత ఏడాది 1613 కేసులు వచ్చాయని వివరించారు. 9 మరణాలు నమోదైనప్పటికీ, వాటికి ప్రధాన కారణం ఆలస్యంగా ఆస్పత్రికి రావడం, ఇతర ఆరోగ్య సమస్యలు కలగలిపి ఉండటం అని తెలిపారు. “స్క్రబ్ టైఫస్‌తో వెంటనే మరణించరు. ప్రజలు భయపడక్కర్లేదు. సమయానికి



పరీక్షలు, చికిత్స తీసుకుంటే ఇది పూర్తిగా నియంత్రణలో ఉంటుంది” అని కమిషనర్ భరోసా ఇచ్చారు. ఈ వ్యాధి చికిత్స కోసం అజిత్రోమైసిన్, డాక్సిసైక్లిన్ మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.
జ్వరం వచ్చిన ఐదో రోజు నుంచి 20వ రోజు వరకు లక్షణాలు బయటపడే అవకాశం ఉండటంతో, దీర్ఘకాలిక జ్వరం ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యవసాయ, అడవి ప్రాంతాల్లో ఈ వ్యాధి కేసులు ఎక్కువగా కనిపించే అవకాశం ఉండటంతో, గ్రామీణ శాఖలకు ప్రత్యేక అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయడం, కలెక్టర్లు ప్రతివారం కేసుల సమీక్ష చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కేసులన్నీ ఐ హెచ్ ఐ పి పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణలో కూడా ఈ ఏడాది 183 కేసులు నమోదయ్యాయని, అక్కడ కూడా చికిత్స అందుబాటులో ఉందని వెల్లడించారు.

# తెలంగాణ ఆగ్రోస్ భూమిని కాపాడిన హైడ్రా

**- అక్రమ ఆక్రమణలపై చర్యలు %-% ప్రహరీ ఏర్పాటు, షెడ్డుల తొలగింపు - వేల గజాల భూమి చిన్నప్లాట్లుగా విక్రయం %-% కేసులు నమోదు**

హైదరాబాద్, డిసెంబర్ 8 (
మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని మౌలాలి%-%నాచారం ప్రాంతంలో తెలంగాణ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు చెందిన భూములను హైడ్రా విజయవంతంగా రక్షించింది. సర్వే నంబర్లు 29/1 మరియు 30లో కలిపి 23.28 ఎకరాలను ప్రభుత్వం తెలంగాణ ఆగ్రోస్‌కు కేటాయించినప్పటికీ, దానికి ఆనుకుని ఉన్న కాలనీల వైపు అనధికార నిర్మాణాలు, ప్రహరీలు, షెడ్డులు ఏర్పాటు చేసి ఆక్రమణలు కొనసాగుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయి. ఇప్పటికే సుమారు 4 ఎకరాలు కబ్జాలకు గురైనట్లు సమాచారం. ఆగ్రోస్ సంస్థ చైర్మన్ కాసుల బాలరాజు ఫిర్యాదుతో, కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. నివాసాలుగా ఉన్న నిర్మాణాలను తొలగించకుండా, వాటి జోలికి పోకుండా చర్యలు తీసుకున్నారు. అయితే ప్రీకాస్ట్ ఇటుకలతో నిర్మించిన ప్రహరీలు, చిన్న షెడ్డులు, స్క్రాప్ నిల్వ కేంద్రాలను తొలగించారు. చెత్త వేరు చేసే ప్రాంతాలు, వ్యాపారాపరమైన వినియోగాలు,



కిరాయికి ఇచ్చిన నిర్మాణాలను ఖాళీ చేయించి, భూమిని స్వాధీనం చేసుకున్నారు.
ఈ భూమిలో అక్రమాలు కొత్తవి కావని, గతంలోనే పలు కేసులు నమోదు చేయబడినట్లు అధికారులు తెలిపారు. లావణ్య అనే మహిళ తప్పుడు పత్రాలతో రెండు ఎకరాలకు పైగా చిన్నప్లాట్లుగా అమ్మేసిన ఘటనలో ఆగ్రోస్ కేసులు పెట్టగా, ఆమె అరెస్ట్ అయినట్లు సమాచారం. ఆగ్రోస్ ఉద్యోగి రాజు కూడా 1200 గజాల భూమి ఆక్రమణలో భాగమైనట్లు పేర్కొన్నారు. అలాగే మహేందర్ అనే వ్యక్తి దాదాపు 2,000 గజాలను ఆక్రమించి చిన్న షెడ్లు ఏర్పాటు చేసి వాటిని కిరాయికి ఇస్తున్నట్లు గుర్తించారు. వీరందరికీ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు




పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు, కట్టడాలు, వినియోగాలు కొనసాగుతున్న నేపథ్యంలో హైడ్రా, మొత్తం భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భద్రతా చర్యలను చేపట్టింది. చట్టబద్ధంగా నివసిస్తున్న ప్రాంతాలపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని, మల్లాపూర్ డివిజన్‌లో ఎక్కడా ప్రజల నివాసాలను ప్రమాదంలోకి నెట్టలేదని అధికారులు స్పష్టం చేశారు. ఉప్పల్%-%నాచారం ప్రాంతంలో అక్రమ రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో, హైడ్రా చర్యలు ప్రాంతీయ భూ రక్షణకు కీలకమని భావిస్తున్నారు.

# “దక్షిణ భారతం మొత్తం తెలంగాణకు అండ”

హైదరాబాద్, డిసెంబర్ 8 (నవజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో పాల్గొన్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ భవిష్యత్ దృక్పథాన్ని ప్రశంసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని అభినందించారు. అసెంబ్లీ సమావేశం ఉన్నప్పటికీ, ఈ సమ్మిట్‌కు రావడం తెలంగాణ అభివృద్ధి పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న మద్దతు, గౌరవానికి నిదర్శనమని తెలిపారు.
తెలంగాణ ప్రస్తుతం బెంగుళూరుతో పోటీ పడటం కాదని, ప్రపంచ స్థాయిలో పోటీ పడుతున్న రాష్ట్రంగా ఎదుగుతోందని శివకుమార్ పేర్కొన్నారు. “మేము ఒకరితో ఒకరు పోటీ పడటం కాదు, ప్రపంచాన్ని లక్ష్యంగా పెట్టుకుని కలిసి నడుస్తున్నాం. దూరం నడవాలంటే కలిసి నడవాలి, అదే హైదరాబాద్%-%బెంగుళూరు చేస్తున్నాయి” అని అన్నారు.
తెలంగాణ చిన్న రాష్ట్రంగా ఉన్నప్పటికీ, అత్యుత్తమ ప్రతిభావంతుల సమూహం, శక్తివంతమైన మానవ వనరులు, ఆవిష్కరణను ప్రోత్సహించే వాతావరణంతో వేగంగా ఎదుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ నాయకులు, వ్యాపారవేత్తలు తెలంగాణలో పాల్గొనడానికి కారణం, ఈ రాష్ట్రం పట్ల ఉన్న నమ్మకం, విజన్ పై ఉన్న విశ్వాసం అని పేర్కొన్నారు. సమ్మిట్‌కు హాజరైన దక్షిణాది ప్రతినిధులు తెలంగాణ దిశగా తీసుకున్న ముందడుగుకు అండగా ఉన్నారని, రాష్ట్రం చేసే ప్రగతి దక్షిణ భారత దేశాభివృద్ధికి దోహదం చేస్తుందని శివకుమార్ చెప్పారు.
టెక్నాలజీ, ఆర్థికాభివృద్ధి, పరిశ్రమల రంగాల్లో హైదరాబాద్, బెంగుళూరు కలిసి పనిచేస్తే, భారతదేశం అంతర్జాతీయ పోటీలో ఇంకా ముందుకు వెళ్లగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# హిమాలయ ప్రాంత వాతావరణ అంచనాలపై జాతీయ వర్క్‌షాప్ ప్రారంభం

**- వాతావరణ%-%కాలమాన నమూనాల్లో నూతన సాంకేతికతల పరిశోధన - ప్రమాద ప్రాంతాల కోసం శాస్త్రీయ ఫలితాలను సేవల్లోకి అనుసంధానం**

**- సహకార పరిశోధనకు పిలుపు, అత్యాధునిక ఎగ్జిబిషన్ ప్రారంభం**

న్యూఢిల్లీ, డిసెంబర్ 8
భారత హిమాలయ ప్రాంతంలో వాతావరణ, కాలమాన అంచనా సామర్థ్యాల పెంపు కోసం డిఫెన్స్ జియోఇన్ఫార్మాటిక్స్ రీసెర్చ్ ల్యాబొరేటరీ (డీజీఆర్ఈ), డీఆర్‌డీవో ఆధ్వర్యంలో “హిమ్మెట్-2025” పేరిట వర్క్‌షాప్ సోమవారం ప్రారంభమైంది. భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోరకాస్టింగ్ (ఎన్‌సిఎంఆర్‌డబ్ల్యూఎఫ్) తో కలిసి నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్ మూడు రోజులపాటు జరుగనుంది. పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, రక్షణ దళాల నుంచి 100 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటుండటం ఈ ఈవెంట్ ప్రాధాన్యతను ప్రతిబింబిస్తోంది. ఉపగ్రహాలు, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు, సూక్ష్మ రేడియోమీటర్లు వంటి అత్యాధునిక పరికరాల ప్రదర్శన కూడా ఈ కార్యక్రమంలో ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా డాక్టర్ యు.కే.సింగ్, డాక్టర్ మృతుంజయ్ మొహాపాత్ర, డాక్టర్ పి.కే. సత్యవాలి పాల్గొన్నారు. డీఆర్‌డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కామత్ వర్చువల్‌గా వర్క్‌షాప్‌ను ప్రారంభించారు.
హిమాలయ ప్రాంతాల్లో వాతావరణ ప్రమాదాలను అంచనా వేసి, భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడానికి శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధన ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. హిమాలయ ప్రాంతంలో వాతావరణ అంచనా సాంకేతికతలు క్లిష్టమైనవని, శాస్త్రీయ ఫలితాలు ప్రజల జీవితాలకు ఉపయోగపడే సేవలుగా మారితేనే వాటి విలువ నిలుస్తుందని డాక్టర్ కామత్ స్పష్టం చేశారు. వరదలు, మంచు ప్రవాహాలు, అత్యంత తీవ్రమైన వాతావరణ ఘటనలు స్థానిక ప్రజలు, రక్షణ దళాలు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలని, ఈ వర్క్‌షాప్ పరిష్కారోన్ముఖ చర్చలకు దారితీయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా, శాస్త్రవేత్తలు విడివిడిగా కాకుండా సహకార పరిశోధన చేయాలని డాక్టర్ యు.కే.సింగ్ సూచించారు. హిమాలయాల్లో వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగానే ఉందని, అనూహ్య వాతావరణ ఘటనలు నిరంతరం పెరుగుతున్నాయని ఐఎండీ డీజీ డాక్టర్ మృతుంజయ్ మొహాపాత్ర అన్నారు. ఉత్తర భారతదేశంలోని ప్రమాద ప్రాంతాలకు వాతావరణ అంచనాలను సమయానికి అందించడం ఐఎండీ ముఖ్య బాధ్యతగా కొనసాగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంలో వర్క్‌షాప్‌లో పాల్గొనబోయే నిపుణుల లెక్చర్ల సారాంశాలు విడుదలయ్యాయి. వర్క్‌షాప్ దేశీయ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి పరిశోధకులు, పరిశ్రమలు, రక్షణ దళాల మధ్య వ్యూహాత్మక చర్చలకు ఒక వేదికగా మారనుంది. హిమాలయ ప్రాంతాల్లో వాతావరణ ప్రభావిత ప్రమాదాలను తక్కువచేయడం, జాతీయ సిద్ధతను పెంపొందించడం, ప్రమాదానికి గురయ్యే సముదాయాల రక్షణ కోసం సాంకేతిక అభివృద్ధి వేగవంతం కావడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యంగా ఉంది.



# రైతులకు ఆదాయం రావాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం

**- డిమాండ్ ఆధారిత పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి**

**-రావులపాలెం మార్కెట్ యార్డులో ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





రావులపాలెం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 08 : రైతు నిలదొక్కుకోవాలి, రైతులకు ఆదాయం రావాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మార్కెట్ యార్డులో రైతుల కోసం రావులపాలెం సొసైటీ అధ్యక్షుడు కె.వి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయంలో నానాటికీ పెరిగిపోతున్న ఖర్చులను తగ్గించడానికి సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అందుకోసమే ప్రభుత్వం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు. తక్కువ ఖర్చుతో పంటలను పండించడం, దిగుబడులు ఎలా పెంచాలి, విత్తనశుద్ధి, రుణ సౌకర్యం, మార్కెటింగ్ మొదలైన అంశాల్లో ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రభుత్వ అధికారులు వ్యవసాయం గురించి మనకి చెప్పాలా? మనకి తెలియని వ్యవసాయమా? అని కొందరు రైతులు అనుకోవచ్చన్నారు. ప్రభుత్వం చెబుతున్న పంచ సూత్రాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మారిన కాలం బట్టి ముందస్తు అంచనాలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు పండించడం ఎలా ? ఏ పంటకు రేటు వస్తుంది అనేది తెలుసుకుని పండించడం, పంట మార్పిడి మొదలైన వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. పంటలకు విలువ పెంచేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టుకుంటే సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. పసుపు పండించడమే కాకుండా, గ్రైండ్ చేసి విక్రయించడం చేయవచ్చన్నారు. అరటి నుంచి 20 వరకూ ఉప ఉత్పత్తులను తయారుచేయచ్చన్నారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు స్థాపించవచ్చన్నారు. నానో యూరియా వాడటం ద్వారా, డ్రోన్ల ద్వారా పురుగుమందులు చల్లడం ద్వారా శ్రమ, ఖర్చు తగ్గుతాయని అన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, కేతా శ్రీను, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవితా రచనలో విజేతగా కొండూరు



గూడూరు, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 08 : ఐఎస్ఓ గుర్తింపు కలిగిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళా వేదిక వారు దగ్గరైన దూరాలు (బంధాలు – బంధుత్వాలు) అనే అంశంపై నిర్వహించిన కవితల పోటీలో తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు జడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజు విజేతగా నిలిచాడు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కవితల పోటీలో "పల్లవించాలి అనుబంధాల రాగమాలిక" అనే శీర్షికతో ఆయన రచించిన కవిత న్యాయ నిర్ణేతల పరిశీలనలో టాప్ ఇరవై ఉత్తమ రచనల్లో ఒకటిగా ఎంపికైంది. ఇందుకు సంబంధించి అభినందనలతో శ్రీశ్రీ కళా వేదిక కార్యవర్గం పంపిన ధృవపత్రాన్ని వె'కటేశ్వరరాజు అంతర్జాలం ద్వారా సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వెంకటేశ్వరరాజును అభినందించారు.

# రావులపాలెం అరటి మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

**- రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణం,షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, వే బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తాం**

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



రావులపాలెం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 08 : రావులపాలెం అరటి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన ఆకుల రామకృష్ణ మార్కెట్ యార్డును పరిశీలించి, రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ యార్డుకు ఉత్తరం వైపున ఏఎంసి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. మార్కెట్ యార్డ్ బయట రావులపాలెం వెదిరేశ్వరం కాలువవైపు డ్రైనేజీ నిర్మాణం చేపడతామన్నారు. నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామన్నారు. వే బ్రిడ్జి నిర్మాణం పనులు చేపడతామని తెలిపారు. ఆయా పనులకు సంబంధించి త్వరలోనే ప్రతిపాదనలు రూపొందిస్తామన్నారు. ఎమ్మెల్యే బండారుకు రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ మహ్మదాబాద్ గ్రామం నుండి బి ఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

జుక్కల్ ఆర్ సి, డిసెంబర్ 8 (

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో భారీ చేరికలు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని మహ్మదాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే ఆధ్వర్యంలో సోమవారం రోజున గ్రామంలో భారీ స్థాయిలో చేరికలు చోటుచేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు హన్మంత్ షిండే నాయకత్వంపై విశ్వాసం ఉంచి, అభివృద్ధి మార్గంలో భాగస్వామ్యం అవ్వాలని సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పించుకొని చేరికయ్యారు. హన్మంత్ షిండే గారు మాట్లాడుతూ ప్రజల ఆశయాలు నెరవేర్చే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేఅభివృద్ధి కోసం పనిచేసే నాయకత్వమే ప్రజలకు కావాలి. జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరుతున్నామని తెలిపారు. చేరికల సందర్భంగా గ్రామంలో జోష్, ఉత్సాహం నెలకొంది. నూతనంగా చేరిన కార్యకర్తలు షిండే గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ"జుక్కల్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ గెలవాలి%ా% ముందుకు సాగాలి" అనే నినాదాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామస్తులు, యువకులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రబీ ఆకుమడులకు నీటి లభ్యత పై రైతులను కలిసిన డెల్టా చైర్మన్ మురాలశెట్టి



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 08 : పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ, ఎండపల్లి గ్రామాలలో రబీ పంటకు ఆకుమడులు సిద్ధం చేసుకుంటున్న రైతులను కలిసి నీటి లభ్యత తెలుసుకుని, వంతులవారి నీటి వినియోగంలో పలు సూచనలు గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ అందిచారు. నీటి సరఫరా పెంచాలని మాధాపురం, కొత్తపల్లి, కొమరగిరి గ్రామల రైతులు తెలియచేయగా సంభందిత నీటి సంగం అధ్యక్షులతో చర్చించి, నీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చిత్రాడ నీటిసంగం అధ్యక్షుడు బసవ సత్తిబాబు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె జగదీష్, చిత్రాడ జనసేన నాయకులు దేసినీడి సతీష్, కుక్కల బాబు, ఎండపల్లి నీటిసంగం మెంబర్లు, జనసేన నాయకులు గుండ్ర జగ్గారావు, మత్సా శ్రీనివాసరావు, గుండ్ర కిశోర్, గుండ్ర బాబ్జి, రైతులు పాల్గొన్నారు. రైతులు నీటి అవసరాలకు పిఠాపురం డెల్టా చైర్మన్ కార్యాలయం నెంబర్ కు 9515366262 ఏ సమయంలో అయినా సంప్రదించవచ్చు అని తెలియజేసారు.

# క్లబ్ సభ్యులకు బీమా, కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సహాయం ఏర్పాటుకు కృషి

**- క్లబ్ అధ్యక్షులు ప్రవీణ్ గుప్తా**



కాకినాడ రూరల్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 08 : ప్రెస్ క్లబ్ ఆఫ్ కాకినాడ రూరల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గుప్తా(ంజ5) ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకున్న కమిటీతో సభ్యుల మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్ గుప్తా మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పటల్లో వైద్య సహాయం ఏర్పాటుకు కృషి చేస్తానని, అదే విధంగా జర్నలిస్టులకు ఆరోగ్య భీమా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మీడియా ప్రతినిధుల సంక్షేమంతో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో క్లబ్ సెక్రటరీ జి.శ్రీనివాస్ (కోస్తా ఎన్కౌంటర్), ట్రెజరర్ సాయిరాం (ఆంధ్ర జ్యోతి), వైస్ ప్రెసిడెంట్ లు ధర్మరాజు (ఆంధ్ర ప్రభ), పలివెల శ్రీనివాస్ (ఇమేజ్ న్యూస్), జాయింట్ సెక్రటరీలు పెంకె శ్రీనివాస్ (దీఅస్త్ర ంజ), వి.చక్రరావు, గౌరవ సలహాదారులు మూర్తిబాబు (ఈనాడు), శ్రీ రామమూర్తి (ఆంధ్ర జ్యోతి), రాజబాబు (సాక్షి) క్లబ్ సభ్యులు రాజ్ కుమార్ (యు.సి.సి), ప్రసాద్ (ప్రజా శక్తి), కుమార్ (విశాలాంధ్ర), మోహన్ కుమార్ (అభయ్), అనిల్ (ౡతీఅఎవ 9), చందూ (4 షేడ్స్) తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాల ఉద్యోగుల డిమాండ్ల సాధనకై దీక్షలు



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 08 : పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలంలో సహకార సంఘాల ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్ల సాధనకై కొత్తపల్లి సొసైటీ బ్యాంకు ఎదురుగా దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సొసైటీ యూనియన్ అధ్యక్షుడు గుండ్ర కామేశ్వరరావు మాట్లాడుతూ తమ సహకార సంఘాల ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే తమకు జీవో విడుదల చేసింది అని కానీ ఇంతవరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ డిమాండ్లు జీవో 36 వెంటనే అమలు చేయాలి అని, 2019 – 2024వేతన సవరణ వెంటనే చేయాలి, గ్రాట్యుటీ యాక్ట్ ప్రకారం అమలు చేయాలి అని, డ్యూటూలో పెట్టిన జీతాలను రద్దు చేయాలని, ఉద్యోగ రిటైర్మెంట్ వయసు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరాలకు పెంచాలి అని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలని, సంఘాలకు చేరుదనంపై ఇవ్వవలసిన ఆరు శాతం డివిడెంట్ మరియు వడ్డీ చెల్లించాలని, సొసైటీ లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలి అని తదితర తమ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓలు అబ్బిరెడ్డి గోవిందరాయుడు, యాతం వీర వెంకట సత్యనారాయణ, అరవ రామమోహనరావు, కొర్ర రాజు, సొసైటీ సాదరబోయిన నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 8 :**

శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్పేట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన మంజూరైన 30 మంది లబ్ధిదారులకు 30,03,480 ముప్పై లక్షల మూడు వేల నాలుగు వందల ఎనభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి చెక్కుల రూపేణా పిఏసి చైర్మన్ అందచేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు 30 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని . పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని , తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్,కాజా, ఖాసీం, లియకత్,శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా -సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల మహేందర్ రెడ్డి

కమలాపూర్, డిసెంబర్ 8

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల్ గ్రామ పంచాయతీ పరిధి వెంకటేశ్వర్ల పల్లి గ్రామం గ్రామ అభివృద్ధి దేయంగా పనిచేస్తా సర్పంచ్ అభ్యర్థిగా పెండ్యాల మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వెంకటేశ్వర్ల పల్లి గ్రామం సచ్ఛేంతంగా మా గ్రామస్తులు అందరం కలిసి అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ఎందుకంటే మా గ్రామ రైతుల ఉపయోగం కొరకు వాగు మీద లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసుకోవడం జరిగింది. ఏడు కోట్లు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసుకోవడం జరిగింది. ఐదు కోట్ల 40 లక్షలతో మంజూరు చేయించుకున్నాం. రెండు కోట్ల 46 లక్షలతో గ్రామపంచాయతీ పరిధిలో స్టెప్ స్టేషన్ మంజూరు చేయించుకున్నాము. రెండు కోట్ల 73 లక్షలతో ఇంటర్నల్ సి సి రోడ్డు కూడా మంజూరు చేయించుకున్నా ఎందుకంటే సచ్చేదంగా ఏ పార్టీకి సపోర్ట్ చేసిన అధికారులు ఎవరు ఉన్నాఎవరికైనాఅందరూ నావాలేనని అధికారులు ఎవరు ఉన్నా గ్రామం నాది అని స్వచ్ఛందంగా యువ నాయకుని ముందు నిలబెట్టుకున్నాము. ఎందుకంటే మా గ్రామం అభివృద్ధి దశలు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. విద్యార్థులు విద్యా విషయంలో గ్రామానికి రావాల్సిన నిధులు ఈ విషయంలో ఎనలేని కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి దశలో నడిపిస్తానని ఆయన అన్నారు. గ్రామ ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుంది. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. జిల్లాలోని నెంబర్వన్ గా పేరు నిలవాలని గ్రామ ప్రజలు యువకులు అఖండ మెజార్టీతో గెలవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు.



# డీఎస్ రెడ్డి సమర్పణలో హీరో సుమన్ చేతుల మీదగా

# "ఆర్ కె దీక్ష" చిత్ర ట్రైలర్ లాంచ్

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 08 : ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్సా ఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్ గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఆర్ కె దీక్ష. తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా హీరో సుమన్ చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత సి.కళ్యాణ్, తెలుగు ఫిలిం చాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఈరోజు తమ చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా ధన్యవాదాలు తెలిపారు. ట్రైలర్ లాంచ్ చేయాలి అని పిలిచిన వెంటనే హీరో సుమన్ షూటింగ్ నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి అతిథికి, మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ఈ సినిమా సుమారు ఒక సంవత్సరంలో పూర్తి చేశామని, 5 పాటలు, 3 ఫైట్స్ తో, మరి కొంత మంది ఆర్టిస్టులతో సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ కు ఒక పాట ఈ సినిమా ద్వారా అంకితం చేశామనితెలియజేశారు. జవాన్ లకు మనం ఎప్పుడూ సపోర్ట్ చేస్తూ ఉండాలి. ప్రేక్షకులు అంతా కలిసి మా సినిమాను ఆశీర్వదించి గొప్ప విజయం అందించాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో కిరణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తూ... ఈ సినిమాలో ఒక వ్యక్తి దీక్షతో, పట్టుదలతో ఎలా ఎదుగుతారో చూడబోతున్నాం. ఈ సినిమాలో సింగిల్ షాట్ లో సంస్కృత డైలాగ్ ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. సినిమా కోసం అంతా చాల కష్టపడి పని చేశాము. అందరూ మమ్మల్ని ఆశీర్వదించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ అక్సా ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన సుమన్ కు, అతిథులకు, మీడియా వారికి నా నమస్కారం. ఈ సినిమా కోసం నాతో పాటు ఎంతోమంది టాలెంట్ ఉన్న వారు పని చేశారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ మంచి మలుపు కావాల్సిందిగా కోరుకుంటున్నాను. వీరందరి మధ్య ఇలా ఉండడం నాకు ఎంతో గర్వంగా అనిపిస్తుంది. మరొకసారి మీడియా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. నటి మౌనిక రెడ్డి మాట్లాడుతూ మమ్మల్ని సపోర్ట్ చేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన మీడియా వారికి నా నమస్కారం. ఈ చిత్ర ట్రైలర్ చూశాను. పాటలు ఇంకా విజువల్స్ చాలా బాగా నచ్చాయి. ఈ చిత్రం బంధానికి మంచి విజయం రావాలని కోరుకుంటున్నాను అన్నారు. జనరల్ సెక్రటరీ స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఈ చిత్రం పేరు ఆర్ కె దీక్ష అంటే అర్థం ఒక పట్టుదలతో ముందుకు వెళ్లడం. ఈ చిత్రం కూడా అలాగే ఎంతో పట్టుదలతో చేశారు. సినిమా కోసం అందరూ ఎంతో కష్టపడి పని చేశారు. నంది అవార్డు, జవాన్ ల గొప్పదనాన్ని తెలియజేస్తూ ఈ సినిమాలో పాటలు ఎంతో ఆకర్షిస్తాయి. అందరూ ఈ సినిమాను ఆశీర్వదించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు. వైస్ చైర్మన్ గురు రాజ్ మాట్లాడుతూ చిత్ర దర్శక నిర్మాత రామకృష్ణ గౌడ్ కి శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను. ఎన్నో దీక్షలు చేసి ఆయన ఈ స్థాయికి వచ్చారు. ఈ సినిమాలోని పాటలు చూశాను. జవాన్లకు సంబంధించిన పాట నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించింది. నంది పాట బాగా ఆకర్షిస్తుంది. హీరో కిరణ్ కు మంచి బ్రేక్ రావాలని, సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. డి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున నా నమస్కారం తెలియజేసుకుంటున్నాను. రామకృష్ణ గౌడ్ ఈ సినిమాలోని ఒక పాటలో దేశ జవాన్లను చూపించడం హర్షించదగిన విషయం. నేను కూడా గతంలో దేశం కోసం ఎయిర్ ఫోర్సులో పనిచేశాను. కాబట్టి నాకు ఆ పాట బాగా కనెక్ట్ అవుతుంది. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ నిర్మాత మండల సెక్రెటరీ తుమ్మల ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు గారి దీక్ష సినిమా పేరు మీద మనకు సినిమా రావడం హర్షించదగిన విషయం. రామారావు గారి ఆశీస్సులు సినిమాకు కచ్చితంగా ఉంటాయి. ఈ సినిమాలో జవాన్లకు సంబంధించి ఒక పాట అద్భుతంగా వచ్చింది. వారి వలనే మనం దేశంలో ప్రశాంతంగా ఉంటున్నాము. హీరో సుమన్ ఈ సినిమా కోసం వచ్చి సపోర్ట్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఎన్నో సినిమాలకు అండగా నిలబడి ఎటువంటి సమస్య రాకుండా చూసుకునే భరత భూషణ్ ఈ కార్యక్రమానికి వచ్చారు. ఒక సామాన్య స్థాయి నుండి ఇంత పెద్ద పెరిగిన కళ్యాణ్ ఈ కార్యక్రమానికి వచ్చారు. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చి సినిమాను సపోర్ట్ చేస్తున్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రామకృష్ణ గౌడ్ తెలంగాణ చిత్రం సంస్థ ఎప్పటికీ ఫిలిం ఛాంబర్ తో అనుకూలంగా ఉంటుంది అంటుంటారు. అందరూ రామారావుని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరాలని కోరుకుంటున్నాను అన్నారు. ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ మాట్లాడుతూ అందరికీ బంధువైన రామకృష్ణ ఈ చిత్రం మంచి విజయం సాధించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత సి కళ్యాణ్ మాట్లాడుతూ ఎన్నో దీక్షలు చేసి ఇంత కష్టపడి తీసిన ఈ ఆర్ కె దీక్ష చిత్రం మంచి విజయం సాధించవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ సినిమాలో పని చేసిన ప్రతి ఒక్కరికి మంచి పేరు రావాలి. నటినటులకు మంచి ప్రశంసలు అందుకోవాలి. సుమన్ ఈ సినిమాకి సపోర్ట్ చేయడం సంతోషాన్ని ఇస్తుంది. చిత్ర బంధం అందరికీ మరొకసారి ఆల్ ది బెస్ట్ ఆఫ్ తెలుపుకుంటున్నాను అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారం తెలుపుకుంటున్నాను. రామకృష్ణ గౌడ్ నాకు ఎన్నో సంవత్సరాలు నుండి పరిచయం ఉన్నారు. మా అనుబంధం సంవత్సరాల నాటిది. ఎంతో కష్టపడి ఈ సినిమాను రామకృష్ణ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్ రామారావుగారి గొప్పదనం చెప్పడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. అంతటి గొప్ప రామారావు గారి ఆశీర్వాదాలు ఈ సినిమాకి ఉంటాయని ఆయన అన్నారు. దేశం కోసం దేనికైనా సిద్ధమైన జవాన్లను తలుచుకుంటూ ఈ సినిమాలో దేశ సైనికుడు గురించి ఒక పాట పెట్టారు. మనం ఇంత సేఫ్ గా ఉన్నామంటే దానికి కారణం దేశ జవాన్లు. నిర్మాతలు అందరూ తమ సినిమాలలో జవాన్లకు సంబంధించి



బాధ్యతగా తీసుకొని ప్రతి సినిమాలో వారిని సపోర్ట్ చేస్తూ చూపించవలసిందిగా కోరుకుంటున్నాను. సినిమా వాళ్ళు ఏమైనా చెప్తే ప్రజలు వింటారు. ఈ సినిమాలో జవాన్ల గురించి అలాగే చెప్పారు. ఈ సినిమాను సమర్పించిన డిఎస్ రెడ్డికి ధన్యవాదాలు. హీరో కిరణ్, హీరోయిన్ అక్సా ఖాన్ మంచి టాలెంట్ ఉన్న వ్యక్తులు. అలాగే ఈ సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ఈ సినిమా ద్వారా మంచి పేరు రావలసిందిగా కోరుకుంటున్నాను.



ఈ వేదిక మీద ఉన్న ప్రతి వ్యక్తి సినిమాలకు సపోర్ట్ చేస్తూ ఉంటారు. సినిమాకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన వీరు ముందు ఉండి ఆ సమస్యను తీర్చి ముందుకు తీసుకొస్తారు. ఈ సినిమాను ప్రేక్షకులు అందరూ ఆశీర్వదించవలసిందిగా కోరుకుంటున్నాను అంటూ ముగించారు. నటీనటులు : కిరణ్, అక్సా ఖాన్, అలేఖ్య రెడ్డి, తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ తదితరులు. సాంకేతిక బృందం : దర్శక నిర్మాత : డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ సమర్పకులు : డిఎస్ రెడ్డి బ్యానర్స్ : ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్ సంగీతం : రాజు కిరణ్ ఎడిటర్ : మేఘన శ్రీను ఫైట్స్ : రవి డాన్స్ : ఆనంద్ పిఆర్ఓ : మధు విఆర్

# సినిమా వారికోసం స్పెషల్ "సినెటేరియా సెలెబ్రిటీ లగ్జరీ షో'

**'- ప్రాపర్టీ & ఆటోమొబైల్ కొనుగోలుకు బ్యాంకులచే 90% లోన్ సౌకర్యం. సినిమా వారికి రూ.2000ల విలువైన వి.వి.ఐ.పి గోల్డెన్ పాస్ ఉచితం**

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 08 : ప్రముఖ బ్రాండింగ్ సంస్థ సినెటేరియా మీడియా వర్క్స్ సినీ పరిశ్రమలోని వారి కోసం ప్రత్యేకంగా సినెటేరియా సెలెబ్రిటీ లగ్జరీ షో నిర్వహిస్తోంది. ఇందులో లగ్జరీ అపార్ట్‌మెంట్స్, లగ్జరీ కార్స్ & బైక్స్, గోల్డ్ & డైమండ్ నగలు, డిజైనర్ కాస్ట్యూమ్స్, ప్రఖ్యాతిగాంచిన పట్టువస్త్రాలు, గృహోపకరణాలు, లగ్జరీ కిచెన్ సామాగ్రి, లగ్జరీ ఫర్నిచర్ తదితరాలను ఈ "సెలెబ్రిటీ లగ్జరీ షో"లో ప్రదర్శించనున్నట్లు సినెటేరియా తెలియజేసింది. సినిమా రంగానికి చెందిన 24 క్రాఫ్ట్స్ చెందిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎడిటర్లు, సంగీత దర్శకులు, గాయనీ గాయకులు, రచయితలు, టెక్నీషియన్లు మరియు సినిమా రంగానికి చెందిన ఇతరులు పాల్గొవచ్చు. సినెటేరియా మీడియా వర్క్స్ నిర్వహిస్తున్న ఈ "సినెటేరియా సెలెబ్రిటీ లగ్జరీ షో"లో పాల్గొంటున్న కొన్ని బ్యాంకులు రియల్ ఎస్టేట్ & ఆటోమొబైల్ కొనుగోలుకు సినీ నటులు, నిర్మాతలు, దర్శకులు మరియు ఇతర టెక్నీషియన్లకు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా 90 శాతం వరకు లోన్ సౌకర్యం కల్పించడానికి సిద్ధంగా ఉన్నాయి. సెలెబ్రిటీలు మరియు సోషల్ మీడియా స్టార్లకు స్పాట్ లోన్ లభించే అవకాశం ఉంది. డిసెంబర్ 27, 28వ తేదీలలో జూబిలీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించబడుతున్న ఈ "సెలెబ్రిటీ లగ్జరీ షో"కు కేవలం ముందస్తు ఆహ్వానం లేదా ముందస్తు రిజిస్ట్రేషన్, లేదా గెస్ట్ పాస్/వి.ఐ.పి. పాస్/ వి.వి.ఐ.పి పాస్ లు ఉన్నవారు మాత్రమే పాల్గొవచ్చు. రూ.2000/- విలువైన ఈ పాస్ సినీ పరిశ్రమ వారికి మాత్రం ఉచితంగా లభిస్తుంది. అయితే వారు ఏ రంగంలో కొనసాగుతోంది, ఏ అసోసియేషన్ లో లేదా ఏ సినిమాకు పని చేస్తోందీ తెలియజేయాలి. గెస్ట్ పాస్/ వి.ఐ.పి. పాస్/ వి.వి.ఐ.పి పాస్ ల కోసం తమ పేర్లు నమోదు చేసుకోవాలనుకునే వారు వాట్స్ అప్ నెంబర్ 8712217555 ద్వారా తమ పేర్లు మరియు వివరాలు పంపించవచ్చు. లేదా షషష.ఖశ్రీశ్రీవజవత్ం.ఏశీఎ / షషష.ఎఱఅమ్ఖతీఋఖ.ఱఅ వెబ్ సైట్స్ ద్వారా ఆన్ లైన్ లో తమ పేరు నమోదు చేసుకోవచ్చు. సెలెబ్రిటీలు మరియు వి.వి.ఐ.పిల పేరు నమోదు కోసం 8712217555 నంబరుకు వాట్సప్ ద్వారా తమ పేరు వివరాలు తెలియజేస్తే సరిపోతుంది.










Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com

# సినిమా వారికోసం స్పెషల్ "సెలెబ్రిటీ లగ్జరీ షో"

## ప్రాపర్టీ & ఆటోమొబైల్ కొనుగోలుకు బ్యాంకులచే 90% లోన్ సౌకర్యం

## సినిమా వారికి రూ. 2000 ల విలువైన వి.వి.ఐ.పి గోల్డెన్ పాస్ ఉచితం

ప్రముఖ బ్రాండింగ్ సంస్థ సినెటేరియా మీడియా వర్క్స్ సినీ పరిశ్రమలోని వారి కోసం ప్రత్యేకంగా "సెలెబ్రిటీ లగ్జరీ షో" నిర్వహిస్తోంది. ఇందులో లగ్జరీ అపార్ట్మెంట్స్, లగ్జరీ కార్స్ & బైక్స్, గోల్డ్ & డైమండ్ నగలు, డిజైనర్ కాస్ట్యూమ్స్, ప్రఖ్యాతి గాంచిన పట్టువస్త్రాలు, గృహోపకరణాలు, లగ్జరీ కిచెన్ సామాగ్రి, లగ్జరీ ఫర్నిచర్ తదితరాలను ఈ "సెలెబ్రిటీ లగ్జరీ షో" లో ప్రదర్శించనున్నట్లు సినెటేరియా తెలియజేసింది.

సినిమా రంగానికి చెందిన 24 క్రాఫ్ట్స్ చెందిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎడిటర్లు, సంగీత దర్శకులు, గాయనీ గాయకులు, రచయితలు, టెక్నీషియన్లు మరియు సినిమా రంగానికి చెందిన ఇతరులు పాల్గొవచ్చు.

సినెటేరియా మీడియా వర్క్స్ నిర్వహిస్తున్న ఈ "సెలెబ్రిటీ లగ్జరీ షో" లో పాల్గొంటున్న కొన్ని బ్యాంకులు రియల్ ఎస్టేట్ & ఆటోమొబైల్ కొనుగోలుకు సినీ నటులు, నిర్మాతలు, దర్శకులు మరియు ఇతర టెక్నీషియన్లకు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా 90 శాతం వరకు లోన్ సౌకర్యం కల్పించడానికి సిద్ధంగా ఉన్నాయి. సెలెబ్రిటీలు మరియు సోషల్ మీడియా స్టార్లకు స్పాట్ లోన్ లభించే అవకాశం ఉంది.

డిసెంబర్ 27-28, 2025 వ తేదీలలో జూబిలీ హిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించబడుతున్న ఈ "సెలెబ్రిటీ లగ్జరీ షో" కు కేవలం ముందస్తు ఆహ్వానం లేదా ముందస్తు రిజిస్ట్రేషన్, లేదా గెస్ట్ పాస్/వి.ఐ.పి. పాస్ / వి.వి.ఐ.పి పాస్ లు ఉన్నవారు మాత్రమే పాల్గొవచ్చు. రూ. 2000/- విలువైన ఈ పాస్ సినీ పరిశ్రమ వారికి మాత్రం ఉచితంగా లభిస్తుంది. అయితే వారు ఏ రంగంలో కొనసాగుతోంది, ఏ అసోసియేషన్ లే లేదా ఏ సినిమా కు పని చేస్తోందీ తెలియజేయాలి.

గెస్ట్ పాస్/వి.ఐ.పి. పాస్ / వి.వి.ఐ.పి పాస్ ల కోసం తమ పేర్లు నమోదు చేసుకోవాలనుకునే వారు వాట్స్ అప్ నెంబర్ 8712217555 ద్వారా తమ పేర్లు మరియు వివరాలు పంపించవచ్చు. లేదా www.allevents.com / www.cinetaria.in వెబ్ సైట్స్ ద్వారా ఆన్ లైన్ లో తమ పేరు నమోదు చేసుకోవచ్చు.

సెలెబ్రిటీ లు మరియు వి.వి.ఐ.పి ల పేరు నమోదు కోసం 8712217555 నంబరుకు వాట్సప్ ద్వారా తమ పేరు వివరాలు తెలియజేస్తే సరిపోతుంది.